తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్
సోమవారం
06 ఏప్రిల్ 2026
పేజీలు : 12
Follow :




# ప్రత్యేక అధికారి పాలనా ?..
# ఎన్నికలా...?

- జడ్చర్ల మున్సిపల్ పాలకవర్గానికి కౌంట్ డౌన్ స్టార్ట్
- మే 6తో ముగియనున్న పాలకవర్గం గడువు
- చైర్మన్ రేసులో హేమా హేమీల వ్యూహాలు
- ప్రజల తీర్పు ఎలా ఉండబోతోంది?

జడ్చర్ల మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ప్రస్తుత మున్సిపల్ పాలక వర్గం పదవీ కాలం మే 6వ తేదీతో ముగియనుం డటంతో పాలకవర్గానికి కౌంట్ డౌన్ మొదలైంది. ఐదేళ్ల కాలపరిమితి పూర్తి కావస్తుండటంతో, ఆ తర్వాత పాలన ఎవరి చేతుల్లోకి వెళ్తుందనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

**జడ్చర్ల, ఏప్రిల్ 5 (జనంసాక్షి):** ప్రత్యేక అధికారి పాలనా? లేక ఎన్నికలా?. సాధారణంగా పాలకవర్గం గడువు ముగియడానికి ముందే ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాలి. అయితే, ఇప్పటి వరకు ఎన్నికల నిర్వహణపై స్పష్టమైన సంకేతాలు లేకపోవడంతో, మే 6 తర్వాత ప్రభుత్వం ప్రత్యేక అధికారి పాలనను ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ ఎన్నికలు వెంటనే నిర్వహిస్తే గనుక, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఎవరు విజయం సాధిస్తారనేది ఉత్కంఠ రేపుతోంది. ఒకవేళ ఎన్నికలు ఆలస్యమైతే పాలన యంత్రాంగం చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉంది.

**చైర్మన్ రేసులో హేమా హేమీలు:**
మున్సిపల్ చైర్మన్ పీఠంపై కన్నేసిన పలువురు సీనియర్ నాయకులు ఇప్పటికే తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. వార్డుల రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయనే అంశంపై అభ్యర్థుల భవిష్యత్తు ఆధారపడి ఉంది. ప్రధాన పార్టీల్లోని హేమా హేమీలు తమ పట్టు నిలుపుకోవడానికి, అధిష్టానం వద్ద తమ వాయిస్ వినిపించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. వచ్చే కొన్ని వారాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై జడ్చర్ల మున్సిపల్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. గడువు ముగియడానికి కేవలం నెల రోజులు సమయం మాత్రమే ఉండడంతో జడ్చర్ల మున్సిపల్ రాజకీయం రాబోయే రోజుల్లో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది.

**ప్రజల తీర్పు ఎలా ఉండబోతోంది?**
గడిచిన ఐదేళ్లలో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో పాలకవర్గం ఏ మేరకు సక్సెస్ అయిందనే దానిపై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పాత వారికే మళ్ళీ అవకాశం ఇస్తారా? లేక కొత్త రక్తాన్ని ఆహ్వానిస్తారా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా, వచ్చే కొన్ని రోజులు జడ్చర్ల మున్సిపాలిటీకి అత్యంత కీలకం. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందో లేక ప్రత్యేక అధికారి పాలన వస్తుందో వేచి చూడాలి..



# అణగారిన ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**మక్తల్, ఏప్రిల్ 05 (జనంసాక్షి)**
అణగారిన ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని, దేశానికి అపూర్వమైన సేవలు అందించిన మహానేత, బాబు జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్డులో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. మక్తల్ మున్సిపల్ ఛైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధా లక్ష్మా రెడ్డి, మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి, మండల అధ్యక్షుడు గణేష్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ లు మహేష్, వెంకటేష్, నాయకులు కావలి తాయప్ప, నీలాగౌడ్, జి.నీలప్ప, చెన్నయ్య గౌడ్ పాల్గొన్నారు. మిగతా3లో

# రామన్నగట్టు రిజర్వాయర్‌తోనే సాగునీటి పరిష్కారం

**మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు హర్షవర్ధన్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి**



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 5 జనంసాక్షి
గోపాల్ దిన్నె--సింగోటం లింక్ కెనాల్ పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,కొల్లాపూర్,దేవరకద్ర ఎమ్మెల్యే లు బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి లు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడారు.జల విద్యుత్ పేరిట శ్రీశైలంలో సాగు నీటిని గత ప్రభుత్వం దోచుకుంటుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. ఇరిగేషన్ మంత్రి,జిల్లా మంత్రి ఎందుకు అడ్డుకోలేకపోయారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరైన వాటిని రద్దు చేశారని,మధ్యంతరంలో ఉన్న పనులను పూర్తి మిగతా4లో



నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి

# అండగా నీలం మధు ముదిరాజ్..

- సొంత నిధులతో తిమ్మక్క చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

పటాన్చెరు ఏప్రిల్ 5 (జనం సాక్షి)
రాజకీయాలంటే కేవలం పదవులు మాత్రమే కాదు, ప్రజల కష్టాల్లో తోడుండటమేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ నీలం మధు ముదిరాజ్ మరోసారి నిరూపించారు. గత కొంతకాలంగా పటాన్ చెరు పట్టణ పరిధిలోని మిగతా2లో

# సర్వమతాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే జిఎంఆర్

**గుమ్మటాలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన..**



పటాన్చెరు ఏప్రిల్ 5(జనంసాక్షి)
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని సర్వ మతాల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడ మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని చారిత్రక గుమ్మటాల పరిరక్షణ కోసం 36 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. పురాతన దేవాలయాలు, మసీదుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. సొంత నిధులతో రెండు వందలకు పైగా దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మించడంతోపాటు మిగతా2లో



## తిమ్మాయిపల్లిలో చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నంగునూర్, ఏప్రిల్ 5 (జనం సాక్షి)
నంగునూరు మండలం తిమ్మయి పల్లి గ్రామంలోని రెడ్డి కాలనీలో చల్లారం బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం రమ్య -సుధాకర్ రెడ్డి ఆదివారం రోజు బాటసారుల దహార్తిని తీర్చడానికి వారి సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు పాల్గొని మాట్లాడుతూ శ్రీ బాలవ్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వారి కుమారుడు చల్లారం సుధాకర్ రెడ్డి గ్రామంలో చేస్తూ చేస్తున్న సేవలు అభినందనీయమని, చలివేంద్రం ఏర్పాటుతో ఎండాకాలం దృశ్య బాటసారులకు ఎంతగానో ఉపయోగపడుతుం దని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి చేస్తా

- ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్



**నంగునూర్ :** పద్మశాలి సమాజ ఉన్నతికి ఎల్లప్పుడూ తమ పూర్తి సహకారం ఉంటుందని నంగునూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పద్మశాలి సమాజంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా నామినేట్ అయిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ గ్రామ కార్యదర్శి సూరం నితీష్ కుమార్ ని పద్మశాలి సమాజం ఘనంగా సన్మానించింది. అనంతరం సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ.. పద్మశాలీల అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పేదరికంలో ఉన్న పద్మశాలీలకు తన వంతు సహాయ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామ కార్యదర్శి సూరం నితీష్ కుమార్ కూడా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, సమాజ పురోగతికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, దాసరి రవి కుమార్, రచ్చ సిద్దు, ఆకుపత్తి రాము, దాసరి రాజు, దాసరి రామలింగం, బింగి రవీందర్, సాదుల నరేందర్, సాదుల రాజు, బొజ్జ శ్రీనివాస్, బొజ్జ మహేశ్, చిప్ప శ్రీధర్, హరిప్రసాద్, భాను, వినోద్, శ్రీను, శశి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

- నీలం మధు ముదిరాజ్..

పటాన్చేరు ఏప్రిల్ 5(జనంసాక్షి) : అణగారిన వర్గాల గొంతుకను వినిపించిన మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ కొనియాడారు. ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరిం చుకొని, చిట్కుల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# ఘనంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలు



నర్సాపూర్ ఏప్రిల్ 5 (జనం సాక్షి)
నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన సందర్భంగా హాస్పిటల్స్ ఓల్డ్ఏజ్ హోమ్‌లో పండ్లు బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నైముద్దీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శేఖర్,పట్టణ అధ్యక్షులు పంబల భిక్షపతి, మాజీ ఎంపిటిసి సత్యం గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు సునీత బాల్ రెడ్డి, సమినా షేక్ హుస్సేన్, కండెల రాజు,మొహిజోదిన్ బిఆర్ఎస్ నాయకులు వినయ్, రింగుల ప్రసాద్ హమీద్, మండల సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

నీటివనరులపై జీవనం సాగిస్తున్న వారికి

## అండగా నీలం మధు ముదిరాజ్..

తిమ్మక్క చెరువు గుర్రపుడెక్కతో నిండిపోయి, ఒక చెరువులా కాకుండా మైదానంలా మారిపోయింది. దీనివల్ల నీటిలోని ఆక్సిజన్ తగ్గి చేపలు చనిపోవడమే కాకుండా, దానిపైన జీవనం సాగిస్తున్న వారికి వలలు వేయడానికి కూడా వీలు లేకుండా పోయింది. తమ జీవనోపాధి దెబ్బతిని, మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంలో చాలాసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేకపోవడంతో, వారు ఈ విషయాన్ని నీలం మధు కి వివరించారు. వారి విన్నపాన్ని విన్న వెంటనే నీలం మధు ప్రభుత్వ నిధుల కోసం, అధికారుల కోసం వేచి చూస్తూ కాలయాపన చేయకుండా, తన సొంత నిధులతో యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు పనులను ప్రారంభించారు. గత అయిదు రోజుల నుండి జేసీబీ యంత్రాలతో చెరువులో గుర్రపు డెక్కను తొలగిస్తున్నారు. తమ కష్టాన్ని గుర్తించి, సొంత ఖర్చుతో చెరువును పునరుద్ధరిస్తున్న నీలం మధు గారి ఉదారతకు మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చెరువు గుర్రపుడెక్క నుండి విముక్తి పొందుతుండటంతో, మళ్లీ తమ వలలకు చేపలు చిక్కుతాయని, తమ జీవనోపాధి ముందుకు సాగుతుందని తెలుపుతూ నీలం మధుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి, ఎట్టయ్యా, వెంకటేష్, దేవరాజు, రవి, శ్రీశైలం, గణేష్, నరేందర్, యాదగిరి, లింగం,అర్జున, సాయిలు,మత్స్యకారులు, పటాన్చెరు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వమతాల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రతి ఒక్కరిలో పరమతసహనాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ . ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వి రాజ్, లియాకత్ అలీ, బాబా సెట్, అజ్మత్, వాజీద్ అలీ, హమీద్, ఆషమ్, ఇర్షాద్, ఇమ్రాన్, మొయిన్, చందు, శ్రీ రాములు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



సిర్గాపూర్ వైన్స్ నుండి తెల్లవారుజామున నుండే

# మద్యం తరలింపు

## - మైనర్ బాలుడితో పని చేయిస్తున్న వైనం

## - రాష్ట్ర కోఆర్డినేటర్ దిగ్గే బాబు...






నారాయణఖేడ్, ఏప్రిల్ 05 (జనం సాక్షి)
మండల కేంద్రంలోని శ్రీరేణుక మాత వైన్స్ నుండి ప్రతీ రోజు తెల్లవారుజామున నుండే మద్యం తరలింపు జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు మద్యం దుకాణం వద్దకు వెళ్లి చూడగా తెల్లవారుజాము 6 గంటలకే ఆటో,ద్విచక్ర వాహనాలపై మద్యం కాటన్ లను తరలిస్తున్నారు. అక్రమ మద్యం తరలింపు విషయమై ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించారు. వైన్స్ ప్రక్కన ఉన్న స్నాక్స్ దుకాణంలో మైనర్ బాలుడితో పనులు చేయిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఇది బాల కార్మిక నిషేధ చట్టానికి వ్యతిరేకమని సామాజిక కార్యకర్తలు స్పష్టం చేస్తున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే సంబంధిత అధికారులు తక్షణమే దాడులు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఇటువంటి అక్రమాలు మరింత విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

### బాలకార్మికులను పనిలో పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- డాక్టర్ దిగ్గే బాబు..

బాలకార్మికులతో పని చేయించడం నేరమని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ముఖ్యంగా మద్యం దుకాణాల్లో చిన్నపిల్లలను పనిలో పెట్టడం అమానుషమని, ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న యజమానులపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లాభాల కోసం పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించబోమని స్పష్టం చేశారు. బాల్యాన్ని దోపిడీ చేసే వారిని కఠినంగా శిక్షించకపోతే సమాజం నాశనం అవుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని, బాలల హక్కులను కాపాడటంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# అణగారిన ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్



**సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం : ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 05 (జనం సాక్షి)**
భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రాం , తన జీవితాంతం అణగారిన వర్గాల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి అఖిలేష్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు ,కార్యదర్శి నర్సింలు ,మాజీ కౌన్సిలర్ విష్ణు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**అణగారిన వర్గాల అభ్యున్నతే జగ్జీవన్‌రామ్ లక్ష్యం**
**- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



జడ్చర్ల, ఏప్రిల్ 5 (జనంసాక్షి): అణగారిన వర్గాల అభ్యున్నతే బాబు జగ్జీవన్ రామ్ లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కోనేటి పుష్పలత ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నర్సింగ రావు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**కృష్ణ మండలంలో..** మండలం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలంపల్లి గ్రామంలో బి తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు కె భీమేశ్ , జి అనిల్, కె సురేష్ ,కె శ్రీనివాస్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉపసర్పంచ్ , శంకరప్ప అంజప్ప వార్డు సభ్యులు డి సబెన్న కె తిపన్న, బి నీలకంతరాయ , హనుమంతు, హులిగప్ప సవరప్ప ,డి లోకేశ్ డి శ్రీనివాస్,సాయికుమార్, మహేష్. తదితరులు పాల్గొన్నారు.





**జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి**
**- కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 5(జనం సాక్షి):**
భారత మాజీ ఉప ప్రధాని, సమతా వాది బాబు జగ్జీవన్ రామ్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందు కు సాగాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్‌లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, డీపీ ఆర్ వో రషీద్, కౌన్సిలర్లు మహేష్, రాజేష్, భరత్, ఏ ఎస్ డబ్లు ఓ పరమేశ్, సింగిల్ విండో డైరెక్టర్ సంక్లాపురం మల్లేష్, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొ న్నారు.



**మహమ్మదాబాద్ మండలంలో** మహమ్మదాబాద్ మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో మాజీ ఎంపీపీ శాంతిబాయ్, టీపీసీసీ ఆర్గనైజర్,న్యాయవాది.ఇ రాములు బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వేణు గౌడ్,పత్తి గోపాల్,అనంతయ్య గుప్తా,దానకారి సురేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో** బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా ఎస్పీ వినీత్ పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆర్ఐ విజయ్ భాస్కర్, అడిషనల్ పీపీ సురేష్,ఆర్ ఎస్సై లు శివశంకర్, శిరీష, ఆర్మ్డు రిజర్వు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**బాబు జగ్జీవన్ రామ్ జీవితం అనుసరణీయం**
**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి**



**నారాయణపేట ఏప్రిల్ 5(జనం సాక్షి):** బాబు జగ్జీవన్ రామ్ జీవితం అనుసరణీయం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రతంగ్ పాండురెడ్డి అన్నారు. బిజెపి నాయకులు బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్,వైస్ చైర్ పర్సన్ మంజుల జిఆర్ రెడ్డి, కౌన్సిలరులు సత్య రఘుపాల్, కే. ప్రభాకర్,రాఘవేంద్ర,లక్ష్మప్ప,నాగమ్మ,సౌజన్య, బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.





**తూప్రాన్ మండలంలో...** జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.

**అణగారిన వర్గాల కోసం జగ్జీవన్ రావు ఎనలేని కృషి**
**- సర్పంచ్ కదిరే శేఖర్ యాదవ్**



**ఊర్కొండ, ఏప్రిల్ 05, (జనం సాక్షి)**
అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక సమానత్వం కోసం జగజ్జీవన్ రామ్ చేసిన కృషి వెలకట్టలేనిదని సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండలంలోని జకినాలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ పోలే రాజ శేఖర్, పంచాయతీ కార్యదర్శి ముస్తఫా,వార్డు సభ్యులు, గ్రామ యువకులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ జయంతి**



**కల్వకుర్తిరూరల్, మార్చ్ 5, (జనంసాక్షి):**
జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చి మ్ముల శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మెన్ శానవాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుస్తకాల రాహుల్, కౌన్సిలర్ లు చిత్తరి శ్రీనివాసులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కనక రాం పర్వతాలు, బంగార్, సంతు యాదవ్,శివ, సోఫి,జంగయ్య, అఖిల్, పడకంటి వెంకటేష్,దున్న సురేష్,నవీన్, శివ పాల్గొన్నారు.

**మహానేత బాబు జగ్జీవన్ రామ్**



**నారాయణపేట ఏప్రిల్ 5 (జనం సాక్షి):** స్థానిక అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సంఘం నాయకులు ఆశప్ప, విజయ్ కుమార్,కృష్ణ,శరణప్ప,రాజు, లక్ష్మణ్, బాబు, లింగరాజు, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

**హక్కుల కోసం కృషి చేసిన నేత జగజ్జీవన్ రామ్**
**- టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి**

**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 05 (జనం సాక్షి)**
భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్ ,మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు తదితరులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నటరాజ్ థియేటర్ సమీపంలో నిర్వహించిన





జయంతి ఉత్సవ కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనం నుంచే కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడి, ఉన్నత ఆలోచనలు, కష్టపడి పనిచేయడం, నిబద్ధతకు మారుపేరుగా నిలిచారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో యువత సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ వనిత సంతోష్, అదనపు కలెక్టర్ పాండు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు**

**చిన్నశంకరంపేట ఏప్రిల్ 5(జనం సాక్షి )**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు చందంపేట, ఖాజాపూర్, గ్రామాలలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామచంద్రం మాట్లాడుతూ, సమాజంలో అస్పృశ్యతను రూపుమాపేందుకు కృషి చేసిన వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్రం, ఎమ్మార్పీఎస్ నాయకులు మురళి మాదిగ, తొంట దుర్గపతి, కాడిగల మల్లేశం, గడ్డం సురేష్, రమేష్ కర్నే సాయిలు, బాచుపల్లి



పాండు, సుధాకర్, సర్పంచ్ ఆకుల సంతోష నవీన్, ఉప సర్పంచ్ భాను ప్రసాద్, మాజీ సర్పంచ్ శ్రీమాన్ రెడ్డి, రాజిరెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

**నంగునూరు మండల కేంద్రంలో** ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించారు. నంగునూరు మార్కెట్ చైర్మన్ దేవులపల్లి యాదగిరి గ్రామ సర్పంచ్ సానాదుల బాలపోశయ్య ఉపసర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలన్నారు. దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి నర్సింగరావు, దేవులపల్లి రాజేందర్, దేవులపల్లి నరేష్, దేవులపల్లి ఐలయ్య, దేవులపల్లిహరిబాబు,చెలకాని యాదగిరి, దేవులపల్లి శ్రీకాంత్, దళిత నాయకులు కాంగ్రెస్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సాయం

కల్వకుర్తిరూరల్,ఏప్రిల్ 5,(జనంసాక్షి):-కల్వకుర్తి నియోజకవర్గంకల్వకుర్తి మండలం, పంజుగుల గ్రామానికి చెందిన పెద్దరాజు చంద్రయ్యఇంటి నిర్మాణానికి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ఉప్పల వెంకటేష్ సహాయంతో సిమెంట్ బ్యాగుల అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం సభ్యులు ధారమోని గణేష్,మాజీ వార్డు సభ్యులు ఖాజా,మాజీ కో ఆప్షన్ సభ్యురాలు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో కృషి చేస్తే జాతీయ స్థాయిలో రాణించవచ్చు : రిటైర్డ్ పిఈటి ఆంజనేయులు




నారాయణపేట ఏప్రిల్ 5(జనం సాక్షి): పట్టుదలతో కృషి చేస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించవచ్చని రిటైర్డ్ పి ఈ టి ఆంజనేయులు అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియంలో రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికలు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను ఆంజనేయులు ప్రారంభించి మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే శ్రద్ధతో పట్టుదలతో క్రీడల్లో రాణిస్తే ఉన్నత స్థాయి కి ఎదగవచ్చని అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఈ నెల 11,12 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో 25 మంది అథ్లెట్స్ పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులు 100,200,300,500,800,1500 మీటర్ల పరుగు పందెం,హైజంప్,లాంగ్ జంప్,షాట్ పిట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రిటైర్డ్ పి ఈ టి ఆంజనేయు లు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ కోచ్ లు హారికా దేవి,భరత్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంబించిన శివారెడ్డి

నారాయణపేట ఏప్రిల్ 5(జనం సాక్షి):
దామరా గిద్ద మండలంలోని మొగల్ మడ్కా గ్రామంలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ఆదేశానుసారం గ్రామనికి చెందిన కుర్వ బుడ్డోళ్ల ఎల్లప్ప -పెద్ద మొగులమ్మ మొదటి ఇందిరమ్మ ఇల్లును ఆదివారం నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అర్ సదాశివ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇల్లు లేని ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తు న్నాదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రామన్నగట్టు రిజర్వాయర్‌తోనే సాగునీటి పరిష్కారం

చేయడం లేదన్నారు. పానుగల్ మండలంలోని కిస్టాపూర్ వద్ద రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణం కోసం 500 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంజూరును నిలిపివేసిందన్నారు. రామన్నగట్టు రిజర్వాయర్ నిర్మాణంతోనే శాశ్వత సాగునీటి పరిష్కారం అవుతుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేస్తే 25 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులను ఎందుకు పూర్తి చేయలేదన్నారు. 150 కోట్ల గోపాల్ దిన్నే సింగోటం లింకు కెనాల్ను గుత్తేదారు అయిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదనీ, జిల్లా మంత్రి జూపల్లి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. గ్రామాలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తుంటే అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. ఓట్లపుడే రాజకీయాలు తప్ప మిగతా సమయంలో అభివృద్ధి పై దృష్టి సారించేలా నాయకుల పనితీరు ఉండాలన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి,బిఅరెస్ పార్టీ నాయకులు జ్యోతి నందన్ రెడ్డి,చంద్ర శేఖర్ నాయక్,అడ్వకేట్ రవి,రాజేష్ రెడ్డి,తిలక్,భాస్కర్ రెడ్డి,ధశరత్ నాయుడు,గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తల్పునూర్ గ్రామ బీఎస్పీ అధ్యక్షునిగా తప్పెట గోవర్ధన్

- ముఖ్యఅతిథిగా వచ్చేసిన రాష్ట్ర ఏసీ మెంబర్ బండి పృథ్వీరాజ్, వనపర్తి జిల్లా మాజీ ఇంచార్జ్ మిద్దె మహేష్

రేవల్లి, ఏప్రిల్ 06 (జనంసాక్షి)
వనపర్తి జిల్లా రేవల్లి మండలం తల్పునూర్ గ్రామంలో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర ఈసీ నెంబర్ బండి పృథ్వీరాజ్, వనపర్తి జిల్లా మాజీ ఇన్చార్జి మిద్దె మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మధు పాల్గొని నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా తప్పేట గోవర్ధన్, ఉపాధ్యక్షులుగా పెదగాళ్ల రాము, ప్రధాన కార్యదర్శిగా చందు, కార్యదర్శులు వి. రాములు, వై.భాస్కర్, కోశాధికారి



కే. కిరణ్, సలహాదారులు వి. చిన్న బుడ్డయ్య, కే. శ్రీనివాసులు జి. శివకుమార్ ప్రచార కార్యదర్శి బీ. వేణు, వి. భాస్కర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ మన చేతికి కత్తిని ఆయుధంగా ఇవ్వలేదు, ఓటును ఆయుధంగా ఇచ్చారని అన్నారు. బహుజన రాజ్యం కోసం రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు.

## టీ.టీడీపీ అధ్యక్షులుగా కే.రాఘవేందర్ గౌడ్



పెబ్బేరు ఏప్రిల్ 5 జనం సాక్షి
తెలంగాణ తెలుగుదేశం పార్టీ పెబ్బేరు మండల కార్యవర్గం ఆదివారం ఎన్నుకోవడం జరిగింది టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రామన్ గౌడ్, జిల్లా నాయకుడు వాకిటి బాలరాజ్ ఆధ్వర్యంలో ఎన్నికయిన కార్యవర్గం అధ్యక్షులు గా కటామోని రాఘవందర్ గౌడ్, ఉప అధ్యక్షులు గా ఖాయుమ్, ప్రధాన కార్యదర్శి గా ఏ. రవీందర్, కార్య నిర్వహణ కార్యదర్శులు దామోదర్, హనీఫ్,కావాలి కురుమన్న, కార్యదర్శులు గా పల్లెమోని భీసన్న, వడ్డే రామకృష్ణ, మురళి గౌడ్ కోశాధికారీగా కోమటి రాజు, కార్యవర్గ సభ్యులు గా తిరుపతయ్య గౌడ్ శాంతయ్య, శంకర్,పురేందర్, పెబ్బేరు మండల తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు గా బి. నాగేంద్రం యాదవ్, తెలుగుయువత అధ్యక్షులు గా తిరుమలేష్, మైనార్టీ అధ్యక్షులు గా ఎం. ఏ. అలీమ్ జానీ, తెలుగు విద్యార్థి అధ్యక్షులు గా కే. శీరిష ఎన్నికయ్యారు. అధ్యక్షులు రాఘవందర్ గౌడ్ మాట్లాడుతూ, మండలం లో అన్ని గ్రామాలు పర్యటించి పార్టీ నీ ప్రతిష్టం చేయడం కోసం కృషి చేస్తానన్నారు.

## వివాహ వేడుకల్లో.. మంత్రి జూపల్లి కృష్ణారావు

వీపనగండ్ల, ఏప్రిల్ 6 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, పురావస్తు,సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు తన వ్యక్తిగత డ్రైవర్ బడికల నరసింహ దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమార్తె సరిత - ప్రవీణ్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ, మండల కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్ ఎస్.రవీందర్ రెడ్డి,కావలి మహేష్,



ముదిగొండ గోపి,గ్రామ సర్పంచ్ బండారు రాముడు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య,ఎండి అఖిల్,చక్ర వెంకటేష్, దయాకర్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# ఎస్సీ కార్పొరేషన్ స్థలం ఆక్రమణదారులపై తీసుకోవాలి

మహబూబ్ నగర్ రూరల్ ఏప్రిల్ 5 (జనం సాక్షి):
పాలమూరు పట్టణ కేంద్రంలోని పద్మావతి కాలనీలో సర్వే నెంబరు 241 ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించిన భూమిని అక్కడ ఉన్న కొందరు వ్యక్తులు మరియు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కుమ్మక్కై ఆ యొక్క భూమిలో అక్రమంగా ప్లాట్లు చేసి ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. ఇట్టి విషయం గతంలో అనేకసార్లు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన ఇలాంటి చర్యలు తీసుకోలేదు. ఈరోజు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డీకే అరుణమ్మ కు ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగింది. తక్షణమే జిల్లా కలెక్టర్ అక్కడ ఎవరైతే అక్రమంగా కబ్జాకు పాల్పడి తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, ఎస్సీ కార్పొరేషన్కు చెందిన భూమిని అక్రమంగా ఆక్రమించి ఇండ్ల నిర్మాణాలు చేసుకున్నారు వారి ఇండ్లను తక్షణమే కూల్చివేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఏదైతే కార్పొరేషన్కు సంబంధించిన భూమి దాదాపు 5 ఎకరాల భూమి ఆ భూమిని కాపాడి, ఆ యొక్క భూమిని గత 20 ఏళ్లుగా దళిత ఉద్యమాలు చేస్తున్న నాయకులకు ఆ యొక్క స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే కోరుతున్నాం. అక్కడ తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఎవరైతే అధికారులు వారికి తప్పుడు పత్రాలు ఇచ్చారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని మేము సందర్భంగా కోరుతున్నాం. ఈ యొక్క ఎస్సీ కార్పొరేషన్ భూ పరిరక్షణ సమితి నూతనంగా ఏర్పాటు అయింది. ఈ యొక్క సమితి ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ భూమిని కాపాడేంతవరకు



మేము పోరాటం ఆపమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. అక్కడ ఎవరైతే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉన్నారో,ఎవరైతే భూ కబ్జా దారులు ఉన్నారో వారందరి పైన తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని,వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారిని జిల్లా ఎస్పీ కోరుతున్నాం. మీరు ఇప్పటికైనా స్పందించి ఆ యొక్క ఎస్సీ కార్పొరేషన్ సంబంధించిన భూమిని మొత్తం హద్దులతో సహా సర్వే చేయించి బౌండరీ ఫిక్స్ చేయాలని మేము సందర్భంగా కోరుతున్నాం. లేని పక్షంలో ఈ ఎస్సీ కార్పొరేషన్ భూమి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో సమితి నాయకులు డాక్టర్ మల్లెపోగు శ్రీనివాస్, శిరసనో ల్ల బాలరాజ్,జుట్ల రవికుమార్,ఎయిర్టెల్ కృష్ణ, సురేష్ కుమార్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కొండా విజయ్ కుమార్



మక్తల్, ఏప్రిల్ 05 (జనంసాక్షి) తెలంగాణ కెమ్మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ లో రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీ గా మక్తల్ పట్టణానికి చెందిన కొండా విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ కెమ్మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ప్రస్తుతం నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఉన్న కొండా విజయ్ కుమార్ మెజారిటీ సభ్యుల మద్దతుతో రాష్ట్ర తెలంగాణ కెమ్మిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ లో జాయింట్ సెక్రటరీ గా ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ నూతన అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తొడుపునూరి రాజు కొండా విజయ్ కుమార్ సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ లో కీలక భాధ్యత జాయింట్ సెక్రటరీ గా నియమిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటో అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా తనకు అవకాశం కల్పించిన సహచర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంతకు ముందు మక్తల్ పట్టణ అధ్యక్షుడిగా తన సేవలకు గుర్తింపుగా ఈ అవకాశం లభించింది అని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర కమిటీ లో తన బాధ్యతలకు పూర్తిగా న్యాయం చేస్తానని అన్నారు. కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన వారందరికీ కొండా విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కొండా విజయ్ కుమార్ ఎంపిక కూడా పట్ల మక్తల్ కమిటీ సభ్యులు ఖాజా మైనొద్దీన్, తాళంపల్లి అశోక్, సుధాకర్, ఉమాకాంత్, మధు, వట్టం నాగేందర్, అశోక్, ప్రభాకర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అప్రజాస్వామ్యం



తూప్రాన్ ఏప్రిల్ 5 (జనం సాక్షి): గజ్వేల్ లో నిన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని మనోహరాబాద్ మండల బిఆరెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడిని నిరసిస్తూ మనోహరాబాద్ మండల బిఆరెస్ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్‌కు చెందిన గుండాలు ఎవరూ లేని సమయంలో వచ్చి క్యాంపు కార్యాలయాన్ని పూర్తిగా ధ్వంసం చేసి మన తెలంగాణ సాధించినటువంటి చంద్రశేఖర్ రావు ఫోటోలు తొలగించి నానా బీభత్సం చేయడం జరిగిందని అన్నారు. ఈ కాంగ్రెస్ గుండాలకి రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమే అని తగిన బుద్ది చెప్తామని అన్నారు. కేసిఆర్ గారు 10 సంవత్సరములలో గజ్వేల్ నియోజకవర్గం లో సుమారు పదివేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినప్పటికీ గజ్వేల్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు కానీ భూ కబ్జాలు, మట్టి మాఫియా, దౌర్జన్యాలు జరుగుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలు జరిగినా టిఆర్ఎస్ పార్టీ విజయదంకా మోగిస్తుందని హెచ్చరించారు కాంగ్రెస్ గుండాల్లారా ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు మనోహరాబాద్ మండల అధ్యక్షులు ఇమాంపురం శేఖర్ గౌడ్, పొట్టోళ్ల వెంకట్ గౌడ్, పూల అర్జున్, కుంట రాజు, లింగారెడ్డి పెట్ శివగౌని శ్రీనివాస్ గౌడ్, బామని ప్రవీణ్ యాదవ్, మన్నే శ్రీనివాస్, వావిలాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## మృత్యుంజయుడు ఏసుక్రీస్తు



మల్దకల్ ఏప్రిల్ 5 (జనంసాక్షి) మండల పరిధిలోని కుర్తి రావులచెరువు గ్రామంలో ఎం బి సంఘముఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున గ్రామంలోని పురవీధుల గుండా కొవ్వొత్తులు పట్టుకొని ర్యాలీ నిర్వహించి క్రీస్తు మృత్యుంజయుడు అయిన రోజున ఈస్టర్ సండే జరుపుకున్నారు.సంఘం కాపరి ఇశ్రాయేలు మాట్లాడుతూ క్రీస్తు మూడు రోజులు సమాధిలో నుండి మరణించి తిరిగి లేచాడని ఈయన మృత్యుంజయుడని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు సంఘ పెద్దలు స్వామిదాస్, మహేష్,పేతురు,రాజేష్, బతుకన్న,మల్దకల్, శాంతిరాజు,తిమోతి,గోవర్ధన్, రంగబ్బాయి కృష్ణ,చిన్న బుచ్చన్న,జాన్,వెంకటన్న, ఫోటోగ్రాఫర్ ప్రవీణ్, సంఘ పెద్దలు కలిసి మట్టలాధికారం నిర్వహించడం జరిగింది.

# అఖిలపక్ష పోరాటాన్ని విజయవంతం చేయాలి

- రైతు దీక్షలకు రైతుపక్షపాతి గౌరవ హరీష్ రావు సంఘీభావం - హరీష్ రావు పాల్గొనబోయే సభాస్థలి పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి





రేవల్లి ఏప్రిల్ 06 (జనంసాక్షి) ఈనెల 9వ తారీఖు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేఖ అఖిలపక్ష పోరాటానికి సంఘీభావంగా వస్తున్నారని రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున్న తరలి వచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని శ్రేణులను సమన్వయం చేస్తూ నిరంజన్ రెడ్డి గోపాల్ పేట, బుద్దారం,రేవల్లి రైతు దీక్షా శిబిరం ఏదుల గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల మనోభావాలకు అనుకూలంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని కానీ, సొంత ప్రయోజనాల కోసం ప్రజల వ్యతిరేకిస్తున్న గొల్లపల్లిచీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు.

**గొల్లపల్లి చీర్కపల్లి రైతు దీక్షలు చరిత్రలో నిలిచిపోతుంది :**

రైతులు 98రోజులుగా రైతులు మా ప్రాంతములో భూములు కోల్పోవడానికి సిద్ధంగా లేమని ఏదుల రిజర్వాయర్ నుండి కేవలం ఒక తూము ద్వారా మా ప్రాంతం సస్యశామలం అవుతుందని గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేయడం వల్ల పూర్తిగా నష్టపోతామని రైతులు స్పష్టం చేస్తున్న ఇక్కడి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ సొమ్ము లూటీ చేయడానికి మొండి వైఖరి అవలంభిస్తున్నారని దుయ్యబట్టారు.

**ఉద్యమం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుంది :**

గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ఉద్యమం రాష్ట్ర స్థాయిలో తీసుకుపోవడానికి రైతుల పక్షాన పోరాడడానికి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు అండగా నిలవడానికి బహిరంగ సభలో గర్జించబోతున్నారని కాబట్టి రైతులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ రిజర్వాయర్ వ్యతిరేక ఉద్యమం రాష్ట్ర చరిత్రలో నిలిచి పోతుందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. నిరంజన్ రెడ్డి దీక్షా శిబిరం సందర్శించిన అనంతరం హరీష్ రావు పాల్గొనబోయే సభాస్థలి పరిశీలించి నాయకులకు తగు సూచనలు ఇచ్చారు.



## ఘనంగా వాకిట సునీత లక్ష్మారెడ్డి పుట్టినరోజు

వెల్దుర్తి ఏప్రిల్ 5 జనం సాక్షి : మండల కేంద్రమైన వెల్దుర్తిలో నరసాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్ద ఆమె జన్మదిన వేడుకలను పార్టీ కార్యకర్తలతో పాటు నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లను పంపిణీ చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి జన్మదిన వేడుకలు



నర్సాపూర్ ఏప్రిల్ 5 (జనం సాక్షి) : నర్సాపూర్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా హాస్పిటల్స్ ఓల్డ్ఏజ్ హోమ్ లో పండ్లు బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నైముద్దీన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ శేఖర్,పట్టణ అధ్యక్షులు పంబల్ల భిక్షపతి, మాజీ ఎంపిటిసి సత్యం గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు సునీత బాల్ రెడ్డి, సమినా షేక్ హుస్సేన్, కందెల రాజు, మొహిజుద్దీన్, బిఆర్ఎస్ నాయకులు వినయ్, రింగుల ప్రసాద్,హమీద్, సర్పంచులు,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు


## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కల్వకుర్తిరూరల్, మార్చ్ 5, (జనంసాక్షి): కల్వకుర్తి మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ రాం పర్వతాలు, నాయకులు చెన్న కేశవులు, నరేందర్, కుమార్, కనక సత్య నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మురళి, విక్కీ,ఖాదర్, మల్లేష్,శ్రీకాంత్,అజయ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి 11లోపు దుకాణాలు మూసివేయాలి

- నిబంధనలు అతిక్రమిస్తే కేసులు: డీఎస్పీ ప్రసన్న కుమార్



మెదక్ ఏప్రిల్ 5 (జనం సాక్షి) మెదక్ డివిజన్ పరిధిలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా రాత్రి 11 గంటలలోపు అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు మరియు ఇతర ఎస్టాబ్లిష్మెంట్లు తప్పనిసరిగా మూసివేయాలని మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ స్పష్టం చేశారు. భద్రతాపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాత్రి 11 గంటల అనంతరం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తారని, ఆ సమయంలో తెరిచి ఉన్న దుకాణాలు లేదా సంస్థలు గుర్తిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారులు పోలీస్ శాఖతో సహకరించి ఈ నియమాలను కచ్చితంగా పాటించాలని, అందరూ కలిసి మెదక్ పట్టణంలో శాంతిభద్రతలను కాపాడాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## కందూర్‌లో అంబలి కేంద్రం

– ప్రారంభించిన మాజీ జెడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి

అడ్డాకుల ఏప్రిల్ 5(జనం సాక్షి ):కందూర్ గ్రామంలో వేసవి ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కీ.శే. పుష్పమ్మ – వి. హన్మయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం విశేషంగా నిలిచింది. మాజీ సర్పంచ్ మున్నూరు శ్రీకాంత్, మున్నూరు రమేష్ ఆధ్వర్యంలో అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల జడ్పిటిసి నల్లమద్ది రాజశేఖర్ రెడ్డి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న వేసవి ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఈ సమయంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కొరత, ఎండల తీవ్రత కారణంగా ప్రజలు అలసటకు గురవుతున్న నేపథ్యంలో అంబలి వంటి చల్లని పానీయం అందించడం ద్వారా ప్రజలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అలాగే, సేవా దృక్పథంతో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కుటుంబ సభ్యుల సామాజిక బాధ్యతాభావాన్ని ఆయన కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని, ఇతరులు కూడా సేవా కార్యక్రమాల వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు కూడా ఈ అంబలి కేంద్రాన్ని హర్షిస్తూ, వేసవి కాలంలో ఇది ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతిరోజూ గ్రామంలో పనిచేసే కూలీలు, రైతులు, ప్రయాణికులు ఈ కేంద్రం ద్వారా చల్లని అంబలి సేవలను పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాళికామాత దేవత ప్రతిష్ఠాపన వార్షికోత్సవం సందర్భంగా మాజీ మంత్రి ప్రత్యేక పూజలు



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 5 జనంసాక్షి
పట్టణంలోని 4వ వార్డు(పాత బజారు)అమ్మ వారి ఆలయ నిర్మాణం,ప్రతిష్ఠ జరిగి సంవత్సరం అయిన సందర్భంగా వార్షిక ప్రత్యేక పూజలు,హోమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమములో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి సన్మానించారు.

## చేర్యాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు..

చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 05 : యేసు ప్రభువు మరణాన్ని జయించి తిరిగి లేచిన రోజు సందర్భంగా ఆదివారం పట్టణ కేంద్రంలోని షాలేం ప్రార్థన మందిరంలో సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల కు పాస్టర్ శామ్యూల్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రార్థనలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్, ప్రభాకర్, జోసఫ్, జాన్ వెస్లీ, మోసెస్, రాజు, హనోక్ పాల్గొన్నారు.



# కష్టపడి చదివి దేశానికి సేవ చేసే ఆఫీసర్లుగా తయారు కావాలి

### - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 5 జనంసాక్షి
పోటీ ప్రపంచాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా కష్టపడి చదివి విద్యార్థులు దేశానికి సేవ చేసే ఆఫీసర్లుగా తయారు కావాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్లో 19వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఒకప్పటి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వనపర్తి పట్టణమే విద్యకు నిలయంగా ఉండేదని చెప్పారు.2006 సంవత్సరంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పాఠశాల కరస్పాండెంట్ ముబీన్ ఆహ్వాన మేరకు వచ్చి మదర్స్ ల్యాప్ హైస్కూల్ ను ప్రారంభించామని,అప్పుడు 50 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రస్తుతం 850 మంది విద్యార్థులు స్కూల్లో విద్యను అభ్యసిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. పట్టణంలో ఉన్న ప్రముఖ ప్రైవేటు పాఠశాలల్లో మదర్స్ ల్యాప్ హైస్కూల్ ఒకటని అన్నారు.

స్కూల్లో చదువుకునే విద్యార్థులు మీ భవిష్యత్తును రూపొందించుకోవడానికి ఒక విద్యాలయమే ఉన్నతమైందని చెప్పారు. పోటీ ప్రపంచంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని, విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రాతినిధ్యం కల్పించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చెప్పారు. విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ ముబీన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, నాయకులు సహదేవుడు, బాబా, కౌన్సిలర్ విజయలక్ష్మి, ఎత్తం చరణ్ రాజ్, బాలరాజు, సురేష్, రాంజీ నాయక్, గట్టురాజు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంట రాజు మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు

మెదక్ ఏప్రిల్ 5 (జనం సాక్షి):
మెదక్ పట్టణానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గంట రాజు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆదివారం మెదక్, మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హను మంతరావు మెదక్ పట్టణంలోని వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
గంట రాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన పేర్కొన్నారు.ఈ పరామర్శ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుగల గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు అరునార్తి, వెంకటరమణ, గంట సంపత్, మున్నూర్, శశాంక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజు అశోక్, రాగి, నాయకులు బి. సిద్ధారాలు, జాయ్ ముర్రే, సాంసన్ సందీప్,



శ్రీకాంత్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి

కాళీమాత ఆలయ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వీరభద్రాచారి

వెల్దుర్తి ఏప్రిల్ 5 జనం సాక్షి
మహాకాళి అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాళీమాత ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరభద్ర చ అన్నారు ఆదివారం మండల పరిధిలోని మన్నేవారు జలాల్పూర్ గ్రామ శివారులో మహాకాళి అమ్మవారి ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుమారు పది లక్షల వ్యయంతో భీమా సిమెంట్ ఎండి గోపాలకృష్ణ విజయ నాతం లా ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ అభివృద్ధికి ఆలయంలోని శిలలకు తమ వంతు సహకారం అందించారని అలాగే ఆలయం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు రామ జన్మభూమి మాజీ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో రూ 10 లక్షలు అందజేశారని తమ వంతు ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు.

## మిట్ట అంజన్న ఆలయంలో సామూహిక హోమాలు..

పెబ్బేరు ఏప్రిల్ 5 (జనం సాక్షి)
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని శ్రీ మిట్ట ఆంజనేయస్వామి దేవాలయంలో జరుగుతున్న ధ్వజస్థంభ, నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు భక్తి పారవశ్యంతో కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం నిర్వహించిన సామూహిక హోమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.
ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య 80కు పైగా దంపతులు ఒకేసారి హోమంలో కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమకుండాల నుంచి ఎగిసిన పవిత్ర అగ్నిజ్వాలలు, ఘంటానాదాలు, వేదఘోషల మధ్య ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది.



ఈ హోమాల్లో పాల్గొన్న భక్తులు కుటుంబ శ్రేయస్సు, ఆయురారోగ్యాలు, సకల సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.
దేవాలయ కమిటీ సభ్యులు భక్తులకు సముచిత ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, మహోత్సవాల్లో భాగంగా మరిన్ని ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు కొనసాగనున్నాయని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.మొత్తంగా రెండవ రోజు సామూహిక హోమాలు భక్తి భావాన్ని మరింత పెంచుతూ, మహోత్సవాలకు ప్రత్యేక శోభను తెచ్చాయి. కార్యక్రమం అనంతరం భక్తులకు



అన్నప్రసాద వితరణ నిర్వహించారు. రేపు జరగబోయే ప్రతిష్ఠ మహోత్సవానికి కూడా పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి , పట్టణ ప్రముఖులు, హిందూ ధార్మిక నిర్వాహకులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

# దేశానికి జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



**- డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్**

**మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 5 (జనం సాక్షి):** దేశ ఉప ప్రధానిగా, రక్షణ, కార్మిక, వ్యవసాయశాఖ మంత్రిగా బాబుజగ్జీవన్ రామ్ అందించిన సేవలు మరువలేనివని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. బాబుజగ్జీవన్ రాం జయంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, రాజేందర్ రెడ్డి, అజ్మత్‌అలీ, ఎండి. తాహెర్, ప్రవీణ్ కుమార్, జే.చంద్రశేఖర్, గులాం జహీర్, పీర్ సాధిక్, అబ్దుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.



**మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో** బాబూ జగజ్జివన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ బాబూ జగజ్జివన్ రామ్ జీవితం బడుగు బలహీన వర్గాలలో స్పూర్తి నింపాలని ఆకాక్షించారు. మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, డిఎస్పి ప్రసన్నకుమార్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్, కార్యదర్శి రాజ్ కుమార్ ఉత్సవ కమిటీ చైర్మన్ డి సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో**



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5 (జనం సాక్షి):** ప్రజాస్వామికుడు, స్వాతంత్ర్య పోరాట యోధుడు, మంచి పాలనా దక్షత కలిగిన నాయకుడు, అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషిచేసిన భారత అమూల్య రత్న డా. బాబు జగ్జీవన్ రామ్ గారని మెదక్ ఏఆర్ డీఎస్పీ రంగా నాథ్ అన్నారు. జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఏఆర్ డీఎస్పీ రంగా నాథ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**నివాళులర్పించిన జిల్లా కలెక్టర్**

**మెదక్, ఏప్రిల్ 5 (జనం సాక్షి ):** మెదక్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ నగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు,తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ డి



సంజీవ్, వైస్ చైర్మన్ జి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురూ ప్రసాద్, ఎమ్మార్పీఎస్ బాలరాజు, వివిధ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**బిజెఆర్ యూత్ ఆధ్వర్యంలో**



**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 05 :** మహానీయుల అడుగుజాడల్లో నడుస్తామని ఆకునూరు గ్రామ సర్పంచ్ కొమ్ము రవి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సర్పంచ్ రవి బిజెఆర్ యూత్ ఆధ్వర్యంలో మహానీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. గ్రామ ఉపసర్పంచి పల్లవి భాస్కర్ ,మాజీ ఎంపిటిసి పల్లె కనకయ్య, మాజీ ఉపసర్పంచ్ కోతి దాసు, వార్డు మెంబర్లు భూమని భాస్కర్ ,ఎండి హైమద్, సుంచు సందీప్, ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు బోయిని రాజు, శ్రీధర్, బీజేఆర్ యూత్ అధ్యక్షులు ఎర్రోళ్ళ కృష్ణ, ఉపాధ్యక్షులు కోతి బాబు ,బుద్ధని శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి తిమ్మాయపల్లి శశిధర్, ప్రధాన కార్యదర్శి జంగిటి మహేందర్, బుద్ధని రాజశేఖర్ మెంటే ఉపేందర్ ,భూమిని బాలరాజ్ , పెద్ద మొత్తని యాదయ్య ,పోచయ్య,సిద్ధులు, పరుశరాములు,జంగిటి కనకరాజు, ఎర్రోళ్ళ మల్లయ్య, ముచ్చల వంశీ, గడ్డం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

**పాపన్నపేట మండలంలో...**



పాపన్నపేట,దౌలపూర్,పొడ్చన్ పల్లి,సీతానగర్,నామాపూర్ గ్రామాల్లో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సర్పంచులు రేషబోయిన అంజయ్య,ఏసు,పాపగారి రాణమ్మ రమేష్,బేతమ్మ దశరథ్,పావని నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

**కోహెడ మండలంలో** పర్వేద గ్రామంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కాత శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అందే శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్షి, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ,బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ మీస కొమురయ్య హాజరై జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొన్నం బాలయ్య, కాంగ్రెస్ పరివేద గ్రామ శాఖ అధ్యక్షులు చాడ రాజ రెడ్డి, వార్డు సభ్యులు నాగేల్లి సౌజన్య అశోక్ , ఇరుమళ్ల మహేష్, లింగం రవళి



రామచంద్రం ,మామిడి లక్ష్మీ మహేందర్ గారు. కూరెళ్ళ సంధ్య వేణు అందే శంకర్ , రడపూ తిరుపతి, ఇరుమళ్ళ ఐలయ్య, చెప్యాల సంతోష్, అందే శ్రీని వాస్, అగ్గి శంకర్ ,రాజేష్ , ఖాత లక్ష్మయ్య, గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు.



**చేర్యాలలో...**పట్టణ కేంద్రం తోపాటు మండల పరిధిలోని ఆకునూరు, వీరన్నపేట, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో, మండల కేంద్రంలో బహుజన సంఘాల ఆధ్వర్యంలో, ఆకునూరు గ్రామంలో సర్పంచ్ కొమ్మురవి ఆధ్వర్యంలో, వీరన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్, ఉపసర్పంచ్ ఎలికట్టె శైలజ శివ శంకర్ గౌడ్,బంగరి గల్ల కిరణ్, పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి సర్పంచ్, ఉపసర్పంచ్ మేడబోయిన కుమార్, పోలోజు రాజబాబు, తదితర గ్రామాలలో నివాళులర్పించారు.

**జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిద్దాం**

**- మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు. రాధిక భూపతి రాజ్**



**మెదక్, ఏప్రిల్ 5 (జనం సాక్షి):** బాబూ జగ్జీవన్‌రాం ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్ పేర్కొన్నారు. మెదక్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు యం. గంగాధర్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు,పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం గంగాధర్ మున్సిపల్ కౌన్సిలర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్‌లు తోడుపునూరి శివరామకృష్ణ, బాలరాజు యాదవ్, నాగరాజు ప్రవీణ్ పాల్గొన్నారు.

**మాజీ మంత్రి స్వగృహంలో ...**



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 5 జనంసాక్షి**

భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 119వ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలోని వారి స్వగృహంలో ఘనంగా నివాళులు అర్పించారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సంఘసంస్కర్త,మానవతావాది డాక్టర్.బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. డాక్టర్.భూపేష్, వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి ఉన్నారు.

**వెల్దండ మండల కేంద్రంలో** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. మండలంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యమకారులు, పార్టీల నేతలు పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.





## బస్సు సౌకర్యం కల్పించాలి

**రెండవ రోజు మోకాళ్ళపై నిరసన**

**బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువుకు దూరం**

**రాజోలి, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** ఎటువంటి లాభాపేక్ష లేకుండా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేందుకు ఆర్టీసీ ప్రవేశపెట్టిన పల్లెవెలుగు బస్సులు జాతీయ రహదారులకే పరిమితమయ్యాయి. దీంతో పల్లె ప్రజలు రవాణా సదుపాయం కోసం అల్లాడిపోతున్నారు. రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామానికి నేటికీ బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల చదువుకు దూరమవుతున్నరని ఆదివారం పెద్ద ధన్వాడ ప్రధాన రహదారిపై గ్రామస్తులు మోకాళ్ళపై నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ప్రజలకు మాత్రం అందని ద్రాక్ష లాగానే మారిందని మండిపడ్డారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే ప్రైవేటు వాహనాలను తీసుకొని వెళ్లాల్సిందే ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వాహనదారులు అందిన కాడికి దండిగా డబ్బులు దోచుకుంటున్నారు. అలాగే వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వలన ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పల్లె పల్లెకు ఆర్టీసీ బస్సులను నడిపిస్తామని అధికారులు చెబుతున్న అది మాత్రం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధితధికారులు స్పందించి మా గ్రామానికి రోడ్డు, బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

**- రాష్ట్ర వ్యవసాయ ప్రధాన కార్యదర్శి కే సురేంద్రమోహన్**

కొండాపూర్ ఏప్రిల్ 5 జనం సాక్షి మండల పరిధిలోని తేర్పోల్ గ్రామంలో రైతు సీతారామారావుదేశ్పాండే, రాఘవరెడ్డి,ల ఆయిల్ ఫామ్ పంటను రాష్ట్ర వ్యవసాయ ప్రధాన కార్యదర్శి పరిశీలించారు.రైతులతో నేరుగా మాట్లాడి పంటల పరిస్థితి సాగు విధివిధానాలను నీటి వనరుల వినియోగం మార్కెటింగ్ సమస్యలపై వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఆయిల్ ఫామ్ పంట విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు రాయితీలపై అవగాహన కల్పించారు. నీటితో పండిస్తున్న వారి,చెరుకు,మొదలగు పంటలకు బదులుగా ఆయిల్‌పాం పంటను సాగు చేయాలని తెలిపారు. అలాగే యసంగిలో సాగు చేసే పంటలను వివరాలను అడిగి తెలుసుకున్నారు గ్రామంలో పంట సాగు చేసే రైతు కట్టెల లక్ష్మయ్య, ఇతర రైతులను సాగు విధానంను పంట సాగు ఖర్చులను దిగుబడిని అడిగి తెలుసుకున్నారు. రైతులు జొన్న పంట ఎకరానికి 25 నుండి 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని తెలిపారు కానీ ప్రభుత్వం ఎకరానికి 12 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని మిగతా 14 క్వింటాలు జొన్నలు బయట తక్కువ రేట్ కి అమ్మాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వము ఎకరానికి 20 క్వింటాళ్ల జొన్నలను కొనుగోలు చేయాలని రైతులు అధికారులతో విన్నవించుకున్నారు. జిల్లా వ్యవసాయ అధికారి కే.శివప్రసాద్ జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వర రావు, వ్యవసాయ అధికారి పి.గణేష్, ఉద్యాన అధికారి శైలజ, తదితరులు పాల్గొన్నారు.





## ఉత్సాహంగా, సందెపు రాళ్ళ, పోటీలు

కృష్ణ,ఎప్రిల్ 5 (జనం సాక్షి): మండలం గుడేబల్లూర్ గ్రామం, స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి, జాతర సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో శనివారం ఉత్సాహంగా, సందెపురాళ్ళ (చేతితో రాయి) ఎత్తే పోటీలు దేవదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి, జాతరకు వచ్చిన వివిధ గ్రామాల భక్తులు, పోటీ పడి ఈ పోటీలలో,మొదటి బహుమతి నాగం దొడ్డి ప్రతాప్, 5 తొలలా వెండి, వాకిటి నారాయణ చెతులు మిదుగా , రెండో బహుమతి లక్ష్మీ నరసింహ మల్లేబాద్ 3 తొలలా వెండి, కొంకల్ వేంకటేష్ చేతుల మీదుగా, మూడవ బహుమతి గొవింద బిజినిగేరి 2,000/-రూ , బొల్ల తిమ్మప్ప, చేతుల మీదుగా బహుమతులు అందించారు. ముగ్గురు అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. రాళ్ళను ఎత్తి, ఆకట్టుకున్నారు. సాయంత్రం ప్రారంభమైన ఈ పోటీలు రాత్రంతా కొనసాగింది,ఈ పోటీల్లో సందర్భంగా అనంతరం పెద్దలు మాట్లాడుతూ గుడేబల్లూర్ గ్రామ యువకులు, అన్ని రంగాలలో ముందంజలో ఉండాలన్నారు. మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పెద్దలు కోరారు, మీ తల్లి తండ్రులకు మంచి పేరు, ప్రతిష్టలు, తీసుకోవాలని తెలిపారు. శ్రీవారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని పాడి పంటలు బాగా పండాలని, ప్రధాన అర్చకులు , అన్నారు.ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామస్తులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## కన్నుల పండుగ మహాకాళి ప్రతిష్ట వార్షికోత్సవం





వెల్దుర్తి ఏప్రిల్ 5 జనం సాక్షి మండల పరిధిలోని మన్నేవారు జలాల్పూర్ గ్రామ శివారులో మహాకాళి అమ్మవారి ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు కన్నుల పండుగ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు సత్యనారాయణ శిష్యుల ఆధ్వర్యంలో వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు108 కుండములతో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.
ఉదయం గణపతి పూజ పుణ్యావాచనము గోపూజ మహాలింగార్చన మహా రుద్రాభిషేకం మహాకాళి అమ్మవారికి విశేష సుగంధ ద్రవ్య పంచామృత మహా కుంభాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన హోమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణతో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## కల్వరి కొండపై మిన్నంటిన ఈస్టర్ సంబరాలు

జడ్చర్ల, ఏప్రిల్ 5 (జనంసాక్షి): మృత్యుంజయుడైన యేసుక్రీస్తు పునరుత్థానాన్ని పురస్కరించుకుని జడ్చర్ల పట్టణంలోని ఇందిరానగర్ కల్వరి కొండపై ఆదివారం ఈస్టర్ సూర్యోదయ ఆరాధన నిర్వహించారు. యునైటెడ్ క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక ప్రార్థనలకు పట్టణంలోని వివిధ సంఘాల నుండి క్రైస్తవ సోదరులు తరలివచ్చారు. తెల్లవారుజామునే యేసుక్రీస్తు తిరిగి లేచాడు అంటూ జయనాదాలు చేస్తూ విశ్వాసులు కొండపైకి చేరుకున్నారు. స్తోత్ర గీతాలాపనలు, ప్రత్యేక ప్రార్థనలతో కల్వరి కొండ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వేడుకల్లో ప్రముఖ దైవజనులు రెవ. డాక్టర్ ఇ.డి. సోలమన్ పాల్గొని ఈస్టర్ సందేశాన్ని అందించారు. సంఘం పెద్దలు జోసెఫ్, తిమోతి, సుందర్ పాల్, జయపాల్, నిత్యానందం, మైఖేల్ మనోహర్, దేవదానం, ఫిలమోను, లాజరస్, ఆశీర్వాదం, జయరాజ్, ఐజాక్, ప్రీతమ్, సందీప్, జాన్సన్, రూబెన్, కిషోర్, టైటస్, నతానియల్, మోహన్ రాజ్, సునీల్, మోజస్ సాగర్, డాక్టర్ సందీప్, సాల్మన్, చెర్రీ, సుస్మిత్, బన్నీ రాజ్, రాజు, ప్రవీణ్, వినయ్, సుదర్శన్ తదితరులతో పాటు మహిళలు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.



# భక్తుల కొంగు బంగారం శ్రీ వీరభద్రేశ్వరుడు

## నేటి నుండి స్వామి వారి జాతర మహోత్సవాలు





రాయికోడు, ఏప్రిల్ 5, (జనం సాక్షి) మండల కేంద్రమైన రైకోడ్ లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రే శ్వరుడు భక్తుల కొంగు బంగారంగా వీరాజిల్లుతున్నాడు. ఈనెల 6 నుండి 11 వరకు స్వామి వారి జాతర మహోత్సవాలు కొనసాగనున్నట్లు ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈవో శివ రుద్రప్పలు తెలిపారు.

**స్థల పురాణం**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన రాయికోడ్ లో వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి దేవస్థానం అతి ప్రాచీన మైన పుణ్యక్షేత్రం. 14, 15 వ శతాబ్దము మధ్యకాలం అనగా కాకతీయులు విజయనగర సామ్రాజ్యముల మధ్య కాలానికి చెందినది. విజయనగర సామ్రాజ శిల్ప రీతిలో గల ఈ విగ్రహాలు రాయలసీమ ప్రాంతం నుండి రాయికోడు మీదుగా కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల ప్రాంతానికి చెందిన భక్తులు వారి ప్రాంతానికి తరలిస్తుండగా రాత్రి చీకటి పడగా రాయికోడ్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో సేద తీరారు. వాళ్లు తిరిగి ఉదయం బయలుదేరు సమయానికి విగ్రహం ఎంతకు కదలక పోవడంతో మర్నాడు రాత్రి వారికి స్వామి వారు గజ్జల సవ్వడి గంటారావముల శబ్దములతో వారికి దర్శనం ఇచ్చి ఇదే నాకు సరైన పుణ్యక్షేత్రం అని నేను ఇక్కడే స్వయం ప్రతిష్టంగా వెలుగోందు తానని పలికెను. నేటికీ కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు ఇలవేల్పుగా దేదిప్పమానంగా వెలుగొందుతుంది. ఏకశిలా విగ్రహము 6.5 అడుగుల ఎత్తు, 6 అడుగుల వెడల్పు కలిగిన శిలపై శ్రీ వీరభద్రేశ్వర స్వామి, భద్రకాళి అమ్మవారు ఒకే శిలపై ఏ ఆధారం లేకుండా ఉన్న స్వామి అమ్మవార్ల శీల సౌందర్యం వర్ణనాతీతము. చూపు మరల్చారాని అద్వితీయము అమరము. ప్రచండ ప్రతాప రుద్ర రౌద్రావతారమైన ఈ రాయికోడు వీరభద్రుడు ఉదయం బాల వీరభద్రుడిగా మధ్యాహ్నము యువ వీరభద్రుడిగా సాయంత్రం వృద్ధ వీరభద్రుడిగా నేటికీ భక్తులకు దర్శనమిస్తున్నాడు. ఈ నాటికి శ్రీ వీరభద్రుడు తన మహిమను ప్రదర్శిస్తూనే ఉన్నాడు. భక్తులకు కలలో గజ్జల సవ్వడులు. గంటరావములతో ప్రత్యక్షమై వారి కోరికలను తీర్చుతూ కర్తవ్య నిర్వహణని తెలియజేస్తున్నాడు. శ్రీ వీరభద్రేశ్వర స్వామి వారి పేరున ముడుపులు,మొక్కులు మొక్కిన వారు వారి అనుభవాలు నేటికీ వివరిస్తూనే ఉన్నారు. వారు వివరించిన భావముల సారము శ్రీ వీరభద్రేశ్వర స్వామి వారిని దర్శించిన, పూజించిన, స్మరించిన, దీపారాధనం, సకల ఐశ్చర్య ఆరోగ్యం కలుగును. దుష్ట గృహ దోషములు భూత ప్రేత పిశాచాది భయమును తొలగిపోవును. ఇట్టి విషయాలు స్కంద పురాణంలో సైతం వివరించబడినవి. మత్స్య పురాణంలో దేవి భాగవతంలో చెప్పిన విధంగా 108 శక్తి పీఠాలలో ఈ శ్రీ భద్రకాళి దేవి కూడా ఉండడం విశేషం. ఇటీవల సితిలమైన గుండం ప్రాంతంలో నూతన గుండము నిర్మించగా ఆ గుండం లోనికి జలధారలు, తూర్పు దిశగా ఉన్న నీరు తీయగా, దక్షిణ దిశలోని నీరు ఉప్పుగాను, ఉత్తరం దిక్కునీరు చప్పగాను ఉంటాయి. దిన దినాభివృద్ధి చెందుతున్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం జాతర మహోత్సవ కార్యక్రమాలు ఈ విధంగా ఉన్నాయి.

**6 నుండి 11 వరకు జాతర మహోత్సవాలు - 7న రథోత్సవ మహోత్సవం**



ఈనెల 6 నుండి 11 వరకు శ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి జాతర మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈవో శివ రుద్రప్పలు తెలిపారు. అరుణ సోమవారం ఉదయం ధ్వజారోహణం, శిఖర పూజ, శ్రీ వీరభద్రేశ్వర స్వామి అభిషేకం, భద్రకాళి అమ్మవారి కుంకుమార్చన, బసవేశ్వర అభిషేకం, ఉదయం 11 గంటలకు శ్రీశ్రీ శివాచార్య గంగాధర స్వామి హీరెమట్ బీదర్ యొక్క పాద పూజ, తీర్థ ప్రసాదములు,రాత్రి 9 గంటలకు వివిధ గ్రామాల కళాకారులచే భజన కీర్తనలు నిర్వహించబడునన్నారు. ఈ నెల 7న మంగళవారం ఉదయం 5 గంటలకు శ్రీ భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి మహా రుద్రాభిషేకం, 6 గంటల నుండి పల్లకి సేవ, అగ్నిగుండం, మధ్యాహ్నం మూడు గంటలకు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, శ్రీశ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహాస్వామి బిచ్కుంద గార్లచే తీర్థ ప్రసాద విధారణ, సాయంత్రం 6 గంటలకు రథోత్సవం కార్యక్రమము, శ్రీ వీరభద్రేశ్వర దేవాలయం నుండి బసవేశ్వర మందిరమునకు చేరును అన్నారు. అదేరోజు రాత్రి పది గంటల నుండి పెద్దిరాజు పెద్దమ్మ నాటక ప్రదర్శన మొదటి భాగం రాయికోడు వారిచే నిర్వహించ బడు నన్నారు.ఈనెల 8న బుధవారం ఉదయం 8 గంటలకు శ్రీ వీరభద్రేశ్వర భద్రకాళీ మాత మల్లికార్జున సహస్ర బిల్వార్చన, అనంతరం శ్రీ వీరాంజనేయ స్వామి పూజ, సాయంత్రం 5 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునన్నారు. అదే రోజు రాత్రి 9 గంటల నుండి భజన కార్యక్రమాలు కొనసాగుతాయి అన్నారు. గురువారం ఉదయం 8 గంటలకు శతనామవళితో బిల్వార్చన, భద్రకాళి మాత కుకుమార్చన, అదేరోజు రాత్రి 9 గంటలకు పెద్దిరాజు పెద్దమ్మ నాటక ప్రదర్శన రెండవ భాగం నిర్వహించబడును అన్నారు.ఈ నెల 10న శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ వీరభద్రేశ్వర అభిషేకం, ఆకుల పూజ, దంపతుల పూజ,రాత్రి 9 గంటలకు వివిధ గ్రామాల కళాకారులచే భజన కీర్తన నిర్వహించబడునన్నారు. ఈనెల 11న శనివారం ఉదయం ఎనిమిది గంటలకు శ్రీ వీరభద్రేశ్వర భద్రకాళి మాత అమ్మవారి అభిషేకం. సాయంత్రం 5 గంటలకు రథోత్సవం తిరిగి బసవేశ్వర మందిరం నుండి శ్రీ వీరభద్రేశ్వర దేవాలయమునకు చేరును అన్నారు. అదే రోజు రాత్రి 9 గంటలకు పెద్దిరాజు పెద్దమ్మ నాటక ప్రదర్శన మూడవ భాగం నిర్వహించబడునన్నారు. జాతరలో ప్రతిరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడుతుంది అన్నారు. అన్నదానం చేయాల్సిన దాతలు కార్యాలయం నందు సంప్రదించాలని వారు కోరారు.వివిధ గ్రామాల్లోని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయి తీర్థ ప్రసాదములు స్వీకరించాలని చైర్మన్ సతీష్ కులకర్ణి, ఈవో శివ రుద్రప్పలు తెలిపారు.

**"వీరభద్రేశ్వర స్వామి జాతర నిర్వాణకు అన్ని ఏర్పాట్లు పూర్తి"**

**రథోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రి దామోదర్, చైర్మన్ సతీష్ కులకర్ణి.**

శ్రీ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి జాతర నిర్వహణ కొరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చైర్మన్ సతీష్ కులకర్ణి తెలిపారు. జాతర సందర్భంగా ప్రతిరోజు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం కొనసాగించనున్నట్లు చెప్పారు. ఈనెల 7న నిర్వహించనున్న రథోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. వివిధ గ్రామాలలోని భక్తులు జాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.